'అమ్మ పడుకుందేమిటి ఈ టైములో?' ఆదుర్దాగా అడిగాడు భాస్కర్ కాఫీ కలుపుతున్న కుసుమ నెమ్మదిగా,

'మధ్యాహ్నం నేను ప్రమీల వాళ్ళింటికి వెళ్ళాను తను రేపు పుట్టింటికి వెళ్ళి పోతోంది కదా తిరిగి వచ్చేసరికి మీ అమ్మగారు అదోలా ఉన్నారు కళ్ళు వాచి ఉన్నాయి ఎందుకలా ఉన్నారంటే ఏమీ చెప్పలేదు నేను రెట్టించలేదు' ఇంకా గొంతు తగ్గించి, 'నాకయితే ఏడిచారేమోనని అనుమానం ఎవరో వచ్చారు ఎందుకంటే సోఫా కింద ఖాళీ గ్లాసులు ఉన్నాయి నా ఉద్దేశ్యంలో మీ మామయ్య గానీ వచ్చారేమో నని లేకపోతే అంతలా అయిపోరు తలనొప్పిగా ఉందంటే మాత్ర ఇచ్చాను వేడిగా కాఫీ తాగి పడుకున్నారు, ఇందాకే' అంది

"మామయ్య అన్న మాట వినగానే భాస్కర్ కనుబొమలు ముడిపడ్డాయి అన్యమనస్కంగా గ్లాసు అందుకున్నాడు

"అంటున్నానని కాదు గానీ మీరంత మొండితనం చెయ్యకుండా ఉండవలసింది ఆవిడ పరంగా ఆలోచించకుండా ప్రవర్తించారు అందరూ ఆవిడనే అంటారు మీరు మానేస్తే పోయింది, ఆవిడని పంపించి ఉండాల్సింది 'సాధ్యమైనంత మృదువుగా అంది కుసుమ

'కబుర్లు చెప్పడం చాలా సులభం కుసుమా ఇప్పుడిలా నిశ్చింతగా ఉన్నామని అన్నీ మర్చిపోమంటే నా తరం కాదు ఆ రోజులన్నీ అనుభవించిన వాడిని నేను వెండి ఉయ్యాలలో ఊపేవార్ట మా తాతగారు నన్ను, అని చెప్పాను నీకు అలాగే జరగాలని నేనసను మెడకి ఉంటే కాళ్ళకి లేక, కాళ్ళకి ఉంటే మెడకి అందని దుప్పట్లు కప్పుకుని ముడుచుకుని పడుకున్నాము నేను అమ్మ నేను ఏడిస్తే ఊరుకునే వారు కాదట తాతగారు రెండు తరాల వాళ్ళు కూచుని తినేంత ఆస్తి చేశానమ్మ వీడికి నేను, వాడు ఎందుకు ఏడవాలి? అనేవారట అలాంటిది రెండు కడుపులు నింపుకోడానికి అవస్థలు పడ్డాము ఇదంతా ఎలాగయిందంటావు? ఒక్కసారన్న తన ప్రాణానికి పడి ఏడిచే జీవాలు రెండు ఉన్నాయని ఆలోచించేరా? అంతలా మా ఉనికే పట్టకుండా సర్వనాశనం చేసి నడి రోడ్డు మీద నిలబెట్టారే? అటువంటి మనిషి మీద నాకింత పిసరు కూడా జాలిలేదు జాలిపడే ఇంకెవరినీ కూడా నేను సహించను, ఆవేశంతో ఊగిపోయాడు భాస్కర్

తమాయించుకుని, 'ప్లీజ్, నన్ను రెచ్చగొట్టకు కుసుమా ఒళ్ళు తెలియదు నాకీ విషయంలో మొన్ననే కదా ఒకసారి ఘర్షణ పడ్డాము ఈ విషయంలో 'అని అక్కడ నుంచి వచ్చేసి తల్లి పడుకున్న గదిలో కుర్చీలో కూర్చుని, తదేకంగా ఆమె మొహంలోకి చూశాడు నిద్రపోతున్న ఆ మొహంలో ప్రశాంతత లేదు అలసట, అలజడి పరుచుకుని ఉన్నాయి' ఇలాగేనా అమ్మా నిన్ను నేను చూడాలనుకున్నది? మన దుఃఖంలో ఆ దుకోతా మనుష్యులు మనల్ని సుఖంగా బతక



నివ్వరెందుకు?' బాధగా అనుకున్నాడు. గడిచి పోయిన రోజుల తాలుకు భయంకరమైన నీడలు పడి మనసు అల్లకల్లోల మయి పోయింది

* * *

లక్ష్మీకాంతం, సుభద్రమ్మ గార్ల నాలుగో సంతానం జగన్నాధం ముగ్గురు ఆడపిల్లలు వరసగా పుడితే బెంగపెట్టేసు కున్నారు ఆయన అసలు ఆయనే ఆ వంశానికి ఏకైక వారసుడు ఇంక తనకి మగపిల్లలు పుట్టరేమో, ఈ వంశం ఇక్కడితో ఆగిపోతుం దేమోనని బెంగ చీకూ చింతా లేని సంసారం అయినా మనసు నెమ్మదిగా ఉండేది కాదు ఆయనకి ఇంత ఆస్తి ఎవరు తినేట్టు అనుకునేవారు పదేళ్ల తర్వాత జగన్నాధం పుట్టాడు ముగ్గుర తర్వాత మగపిల్లవాడు మంచిది కాదన్నారు అందరూ అవేమీ పటించుకోకుండా ఏడు మల్లెల ఎత్తుగా పెంచుకొచ్చారు పిల్లవాడిని జగన్నాధం పుట్టిన దగ్గర్నుంచీ పట్టినదల్లా బంగారమే అయింది ఆడపిల్లలని ఘనంగా సాగనంపి, గొప్పింటి పిల్లయితే కొడుకుని ఎక్కడ ఆరడి చేస్తుందో అని సంప్రదాయ కుటుంబంలో పుట్టిన విమలని పెద్ద ఆస్తిపాస్తులు లేకపోయినా చేసుకున్నారు ఆయన అంచనా తప్పుకాలేదు విమల చాలా అణకువగా ఉండేది జగన్నాధం అంటే భయం ఉండేది డబ్బున్న వాళ్ల ఇంట్లో ఏమంటే ఏం తప్పో అన్నట్టు అసలు మాట్లాడేదే కాదు అతి ముద్దుగా పెరిగిన భర్త స్వభావం ఆమెకి అంతు పట్టలేదు రోజంతా ఊరుమీద పడి తిరిగేవాడు

పెళ్ళయిన పిల్లవాడు ఇంటి పట్టున ఉండక పోవడం సుభద్రమ్మకి అంతగా నచ్చలేదు 'వ్యవహారం చూసుకునేందుకు ఇంకా నేనున్నాను గదా' అని లక్ష్మీకాంతం గారు ఏమీ అనేవారు కాదు పెళ్లయిన రెండేళ్ళకే కొడుకుని కంది విమల దాంతో ఆయన గాలిలో తేలిపోయారు 'నాలాగ వాడికి వంశోద్ధారకుడి గురించి బెంగ లేకుండా చేసింది కోడలు' అని మురిసి పోయారు జగన్నాధానికి మాత్రం బాధ్యత పట్టలేదు ఇంట్లో ఉన్న కొంచెం సేపు కొడుకుని ఎత్తుకుని, భార్యతో అవసరమైన రెండు మాటలు మాట్లాడేవాడు అంతే రోజులో ఎక్కువ భాగం వీధిలోనే ఉండేవాడు నెమ్మదిగా పై ఊళ్లకి కూడా వెళ్లి వారం రోజులు ఉండిపోయే వా

భర్త ప్రవర్తన బాధా కరంగానే ఉండేది కానీ పెద్ద వాళ్ల ముందు ఏమీ అనలేక పోయేది

కొడుకు తప్పు దారిలో పడుతున్నాడని భయపడింది తల్లి మనవడి ముద్దు మురిపాలతో తాతకి తీరేది కాదు ఆమధ్యలో ఆవిడ కాలం చేసింది లక్ష్మీకాంతం గారు మనిషి దీలా పడిపోయారు కొడుకు వ్యసన పరుడయ్యాడని, డబ్బు తగలేస్తున్నాడని చాలా ఆలస్యంగా తెలుసుకున్నారు కోడల్ని చూసి జాలేసింది తనకి తగ్గ వాడిని చేసుకుంటే సుఖపడేదేమో, ఈ గాపు ఇంట్లో పడేసి ఆ పిల్ల బతుకు నాశనం చేస్తున్నానని బాదపడ్డారు నోరు తెరిచి, నీ మొగుడు ఇంటి పట్టున ఉండేటట్టు కాస్త తెలివి తేటలుగా మసులుకోమని ఎలా చెప్పాలో ఆయనకి తెలియలేదు ఆయన కూడా చిన్న వయసులో ఆస్తికి వారసుడయ్యాడు కానీ ఇలాంటి బుద్ధులు అలవడలేదు, తన కొడుక్కి ఎలా వచ్చాయో అర్థం కాలేదు కోడలు మళ్ళీ గర్భవతి ఆ గందర గోళంలోనే ఇంటినిండా గంపెడు పిల్లలు కావాలనుకునే ఆయన ఈ రెండో పిల్లని ఎలా పెంచుతుంది అని బయ పడ్డారు, తీరు లేని తన కొడుకు ప్రవర్తన చూసి ఒక రోజు రాత్రి నిద్రట్లోనే ఆయన శ్వాస వదిలేశారు ఇంక నాతరం కాదన్నట్టుగా

విమల ఒంటరిదయి పోయింది మనసు, శరీరం రెండూ ఆరోగ్యంగా లేవు. నెలలు నిండిన మనిషి జారిపడి కడుపులో పిల్లని పోగొట్టుకుని, చచ్చి బతికింది బాస్కర్‌ని చూసుకుంటూ రోజులు గడిపేది అటువైపు వారినీ, ఇటువైపు వారినీ కూడా కాస్త భర్తకి నయాన్నో భయాన్నో చెప్పమంటే, అతను మా మాట వింటాడా? మీ ఇద్దరి మధ్య మేమెందుకు? నువ్వే చూసుకోవాలి ఇవన్నీ' అంటూ అందరూ తప్పించు కున్నారు ఆఖరికి జరగకూడనిది జరగనే జరిగింది

ఇంటికో వీరేశలింగం

'జ్యోతిర్మయి'



ఎవరో ఆడదాని కోసం దెబ్బలాటలో మాటా మాటా పెరిగి జగన్నాథం తోటి వాళ్ళ మీద బలమైన వస్తువుతో గాయం చేస్తే ఇద్దరికి బుర్రలు బద్దలయ్యాయి. వాళ్ళల్లో ఒకడు ఆ తర్వాత పోయాడు. జగన్నాథానికి యావజ్జీవ శిక్ష పడింది. విమల మొద్దు బారిపోయింది. ప్రాణం పోయేదే కానీ, కొడుకుని చూసి నిలబెట్టుకుంది. 'నేనూ వీడూ కూడా ఆయనకి ఏమాత్రం అక్కర్లేక పోయాం. ఒక్కసారి కూడా నేనిలా ప్రవర్తిస్తే వాళ్ళేమయి పోతారు అన్న స్పృహ లేదాయన్కకి' అనుకుంటే గుండె తరుక్కు పోయింది. ఆస్తంతా అప్పుల వాళ్ళు లాక్కుపోయారు. అత్తగారు తన పుట్టింటి వారిచ్చిన మూడు ఎకరాల పొలం కోడలికి ఇచ్చింది. అదొకటే ఆధారం. లోకం కోసం వెరిచి అన్నగారు ఇద్దరినీ ఇంటికి తీసుకెళ్ళాడు.

నరకంలా ఉండేది అక్కడ బతుకు. తను చచ్చిపడి ఉన్నా, పిల్లవాడిని ఊర్కోబెట్ట లేక పోయేది. పేచీలు భరించలేక కొట్టేది. ఆ తర్వాత ఏడ్చుకునేది.

'ఎవర్నని ఏం లాభం? ఒక్కొక్క పాదం అలాంటిది అంతా తుడుచుకు పోయింది ఇక్కడ చేరింది మహాతల్లి మాకేం గతులు పట్టనున్నాయో?' అంటూ శాపనార్థాలు పెట్టే వదిన గారి ఇంట్లో ఎలా ఉండాలో అర్థం కాలేదు ప్రాణం చచ్చిపోయేది

'ఎందుకమ్మా ఇక్కడ ఉండడం మన ఇంటికి పోదాం' అన్న కొడుకు మాటలకి ఏం చెప్పాలో తెలిసేదికాదు ప్రతి ఏడూ శిస్తులు తీసుకొచ్చే కోటయ్య పాతకాలంవాడు తన అత్తగారి పుట్టింటి వారి పొలాలు అతనే చాలా రోజులనుంచీ చూస్తున్నాడు. మిగతా అందరూ తమ తమ పొలాలు అమ్మేసుకున్నారు కానీ ఇవి ఉన్నాయి పాతకాలపు అభిమానం అలాగే ఉంది అతనికి. ఆ ఇంటి కోడలు బతుకు ఇలా అయిపోతే చాలా బాధపడ్డాడు

ఎందుకమ్మా ఇలా రోజూ చస్తు బతుకుతావు మీ అత్తగారి ఊరు ఇంకా గొడ్డుపోలేదు ఎక్కడయినా బతికెయ్యచ్చు ఆ పాత గౌరవాలు ఇంకా ఉన్నాయమ్మా బతికి చెడ్డదానివి ఎవరయినా ఆదరం చూపిస్తారు ఒకసారి పొలాలు చూసుకుంటానని చెప్పి ఇక్కడనుంచి బయట పడిపో, ఈ డబ్బు ఎలాగూ ఆయన చేతిలోనే పోస్తున్నావు కొన్నాళ్ళు పోతే ఏదో ఖర్చు అంటూ అమ్మెయ్యమంటారు ఆ ఆధారం కూడా పోతుంది ప్రతిచోటా వింటున్న కథలే ఇవి ఆ పిల్లవాడికోసం అన్నా ధైర్యం చెయ్యి' అని నచ్చచెప్పాడు

నిజమేననిపించింది విమలకి నిత్యం తిట్లు, శాపనార్థాలు భరిస్తూ ఈ పిల్లవాడితో ఎలా బతకాలో తనకీ పాలుపోవడంలేదు ఏమి దారి కనిపించడంలేదు అతను ఆ మాత్రం ధైర్యం ఇస్తే ఇక్కడ బతికే ఈ మాత్రం బతుకు ఎక్కడన్నా వెళ్ళమారిపోతుంది తనంటే ఎలాగూ అభిమానం లేదు వీళ్ళకి ఇలా ఆలోచించి, అన్నగారితో ఏమాత్రం అనుమానం రాని విధంగా 'ఒక్కసారి వెళ్ళి పొలాలు చూసుకు వస్తానని' అంది

'నువ్వేం చూస్తావు? నీకేం తెలుసు?' అంటూ వారించిన అతనితో, 'అన్నింటికీ ఎక్కడకని నువ్వు పరుగెడతావు? నీకూ పనులున్నాయి కదా ఏదో కాస్త నా మొహం అన్నా వాళ్ళకి తెలుసు ఒకసారి కనుక్కుని వచ్చి, ఆ తర్వాత నీకు అప్పగిస్తాను నీకూ ఆ ఊళ్ళవీ తీలియవు గదా' అని బయలుదేరింది వెంటనే మరీ బలవంతంగా ఎలా ఆపాలో తెలియక ఊర్కున్నాడు అతను ఆమే ధైర్యం చెయ్యగలదని అతనికి అనుమానం రాలేదు

కొన్నిరోజులు కోటయ్య ఇంట్లో ఉండి, ఫర్వాలేదని గ్రహించి అక్కడే ఉండిపోవాలని నిశ్చయించుకుంది రెండు పెద్ద ఇళ్ళల్లో పనులు కుదుర్చుకుంది ఎంత దిగజారిపోయినా మరీ అంట్లు అవీ చేసేంతగా దిగిపోలేదు వంటలు, అప్పడాలు, వడియాలు, మంచినీళ్ళు పట్టిపెట్టడం ఇలాంటివి ఒప్పుకుంది కౌలుకి పోగా వచ్చిన డబ్బు, ఇదీ కలుపుకుని అతి కష్టంగా రోజులు గడుస్తున్నాయి ఒకళ్ళ ఇంట్లో వెనకవైపుకున్న గది దుమ్ము దులిపి నివాసం ఏర్పరచుకోనిచ్చారు సంగతి తెలిసిన అన్నగారు వచ్చి చెల్లెలు ధైర్యానికి కోపమొచ్చి అనకూడని మాటలు అనివెళ్ళాడు విని ఊరుకుంది

భాస్కర్ మాత్రం తండ్రిలా కాకూడదని వెయ్యిదేవుళ్ళకి మొక్కుకుంది దగ్గర కూచుని చదివించేది తన అదృష్టం అంతా ఇంక వాడే 'నాన్నగారు డబ్బంతా పాడుచేస్తే తాతగారు ఆ డబ్బు నీకెందుకు ఇవ్వలేదమ్మా' అనే కొడుకు మాటలు తప్పించేసేది వాడికేం తెలుసు? తరతరాల ఆస్తి చట్టరీత్యా కొడుక్కే చెందుతుంది, తగలేసుకోనీ, నిర్వాహం చేసుకోనీ అయినా వాడి పిచ్చిగానీ తనపేర ఉంటే మాత్రం అది లాక్కోడం ఎంతసేపు? ఇలా జరిగింది కానీ లేకపోతే ఈ కాస్త పొలం కూడా అలాగే కరిగిపోయేది

తల్లి రావడం ఏమాత్రం అన్నా ఆలస్యం అయితే, ఒకొక్కరోజు బాస్కర్ వంటచేసేసేవాడు. 'అదేంటి నాన్న, నువ్వెందుకు చెయ్యి చేసుకున్నావు?' అంటే 'నేనే అమ్మాయినైతే చెయ్యనేమిటి?' అనే భాస్కర్ మాటలకి విమల వణికిపోయేది 'ఒద్దు బాబూ! అదొక్కటే తక్కువ నువ్వే ఆడపిల్లవయితే నా పరిస్థితి ఇంకా ఘోరంగా ఉండేది ఇలా ఎక్కడ-పడితే అక్కడ వదలగలనా? ఎంతమందినుంచి కాపాడుకోవాలి' అని బయపడేది రెండోసారి పిల్లని పోగొట్టుకున్నప్పుడు కొన్నాళ్ళు బాధపడిన మనసు అది లేకపోవడమే మంచిదన్న అభిప్రాయానికి

వచ్చేసింది

వయసొస్తున్న కొద్ది, భాస్కర్‌కి తండ్రంటే కసి, ద్వేషం పెరిగిపోయాయి తండ్రిని గౌరవించాలని తగినంత కారణం చూపించలేకపోయింది విమల. దూరంగా జైలులో ఉన్న జగన్నాధాన్ని చూడడానికి ఎవరూ వెళ్లేవారు కాదు కొడుకుకి ఆ వాతావరణం చూపించడం అసలు ఇష్టపడలేదు విమల

ఒక్కొక్కసారి "నిజంగా తనకీ, జగన్నాధానికీ పెళ్లయిందా?' అనుకునేంతగా గడిచిన జీవితం ఒక కలలా అయిపోయింది. 'ఎప్పుడో ఒకప్పుడు తన భర్త' అన్నభావం తప్ప అతని తలపులకి స్పందించడం అన్నది ఆ మనసు ఎప్పుడో మానుకుంది కలిగి ఉన్నపుడే ఏమీ లేవు, ఇంక ఇపుడు ఎక్కడివి?

పనులుచేసి చేసి వాచిపోయిన చేతుల్ని చూసి కళ్లనీళ్లు పెట్టుకునేవాడు భాస్కర్. 'నువ్వు ప్రయోజకుడవై, నీ సంపాదన నాచేతుల్లో పెట్టి నాకు వెన్న రాసినట్లుగా ఉంటుంది' అనేది నవ్వుతూ

'అప్పుడు నువ్వింక ఎపుడూ నవ్వుతూనే ఉండాలమ్మా ప్రపంచంలో కొడుకంటే భాస్కర్‌లా ఉండాలి ఉని అందరూ అనుకోవాలి' అన్న బాస్కర్ ఆవేశం ఒకొక్కసారి భయం కలిగించేది

మంచి మార్కులు సంపాదించిన కొడుకుని పై చదువులు చదివించలేని తన నిస్సహాయతకి బాధపడింది విమల. అటువంటి సమయంలో ఆ ఇంటి యజమాని సలహా ఇచ్చి, ఈ టైములో నువ్వతని భవిష్యత్తు నాశనం చెయ్యకు విమలమ్మా. తెలివైనవాడు ఇంజనీరింగ్ చదివించు అక్కడ కాలేజీలో మా బావమరిది పనిచేస్తున్నాడు చూస్తూ ఉంటాడు డబ్బుకి చూసుకోకు. కోటయ్యకి ఒక ఎకరం తనఖాపెట్టి, డబ్బు తీసుకో రోజులు కలిసొస్తే నీ కొడుకే విడిపించుకుంటాడు అన్నారు. అలాగే చేసింది విమలమ్మ కొడుకు ఉన్నతి చూస్తుంటే ఆకలి కూడా ఉండేదికాదు విమలమ్మకి

ఈసారి జీవితంలో ఓడిపోలేదు, మోసపోలేదు కొడుకు ప్రయోజకుడయ్యాడు ఉద్యోగం సంపాదించాడు యాక్సిడెంట్‌లో పోయిన తన స్నేహితుడి చెల్లెల్ని కట్నం ఆశించకుండా పెళ్లి చేసుకున్నాడు కొడుకు ఆ తల్లీ కొడుకుల మధ్య చక్కగా ఇమిడిపోయింది రోజులు సాఫీగా గడిచిపోతున్నాయి ఆ తరుణంలో,

జగన్నాధం సీరియస్‌గా ఉన్నాడని జైలునుంచి కబురు వచ్చిందని మేనమామ రాసిన ఉత్తరం కల్లోలం రేపింది చిందులు తొక్కాడు భాస్కర్

'ఎంతయినా నీకు తండ్రికదా బాస్కర్ నాకు భర్త.. 'ఎలాగో అంటూన్న తల్లి మాటలకి మధ్యలోనే అందుకుని 'ఎవరమ్మా తండ్రి, ఎవరు భర్త? నీకు గుర్తున్నాడా అలాగని నాకయితే గుర్తులేని మనిషి కోసం వెళ్లి అతనికంత ప్రాముఖ్యం ఇవ్వకమ్మా నాచేతో అతనికేదో చేసి నీతోటి సమానం చెయ్యలేను. నువ్వు వెడితే మాత్రం

'ఇంటికో వీరేశలింగం'

నేను లేనట్టే అనుకో' అని అనేశాడు

అతనిలోని కర్కశత్వాన్ని చూసి కుసుమ కూడా భయపడింది విమలకి ఏమీ పాలుపోలేదు లోకంకోసం భయపడాలి కదా కానీ కొడుకు మాటలు ఆవిడని కట్టిపడేశాయి గుండె రాయి చేసుకుంది తన నిర్ణయం మేనమామకి రాసి పడేశాడు

'గుండెలమీద చేయివేసుకుని చెప్పమ్మా ఆయన జ్ఞాపకాలు నీకింకా ఉన్నాయని' అని నిలదీసే కొడుకు మాటలకి ఆవిడ దగ్గర సమాధానం లేదు

జగన్నాధం పోయాడని సమాచారం అందిస్తూ మేనమామ రాసిన ఉత్తరంలో కోపాన్నంతా కక్కాడు 'మీరొచ్చి ఎక్కడ ఇబ్బంది పడతారోనని నేను బయలుదేరి వెళ్లి ఆ జిడ్డంతా అంటించుకున్నాను కొడుకు అందచూసుకుని మొదట్నించీ నువ్వెవరినీ లక్ష్యపెట్టలేదు' అంటూ

ఉండవలసిందేనా? కొడుకునన్న అధికారంతోనే కదా ఆవిడ్ని ఆరోజు ఆపేశారు? ఈరోజు ఇలా అడ్డు తగులుతున్నారు? కొడుకుగా ఆవిడకి ఏమాత్రం స్వతంత్రం ఇచ్చారు? ఆవిడ మానాన ఆవిడ్ని ఎవరూ బతకనివ్వరా?' అని ప్రశ్నించింది

కుసుమ మాటలకి కళ్లనీళ్లు తిరిగాయి భాస్కర్‌కి 'నన్ను చాలా తప్పుగా అర్థం చేసుకున్నావు కుసుమ ఒక కొడుకుగా, ఇక మగవాడిగా నేను ఆవిడ్ని శాసించడం లేదు తనకంటూ ఒక అభిప్రాయం ఏర్పరచుకునే అవకాశం ఈ జీవితం ఆవిడకి ఎపుడూ ఇవ్వలేదు ఆరోజు నిజంగా ఆవిడ నన్ను కాదని వెడితే నేనేమన్నా చెయ్యగలననుకున్నావా? తన నోటితో ఆవిడ ఎప్పుడూ అనలేదు అతను నాకేం చేశాడు, నేనెందుకు వెళ్లాలి? అని ఆవిడ జీవితంలో సంఘర్షణ ప్రతిక్షణం అతిదగ్గరగా చూసిన వాడిని నేను అనుభవించవలసిన వయసంతా రోకళ్లకీ, అప్పడాల పీటకీ అంకితమయిపోయింది



ఆరోజు మాత్రం విమలమ్మ తను విరుద్ధంగా ప్రవర్తించలేకపోయింది తనంత తానే పుస్తెలు తీసేసి, బొట్టు మానేసుకుంది ఎంతటి రాతిగుండెకయినా ఆ పనులు చేస్తుంటే పగులు వేసింది కుసుమ ఒక తోబుట్టువులా ఆరోజంతా అత్తగారిని ఓదార్చింది ఈ వ్యవహారం అంతా చూసిన బాస్కర్ మళ్లీ,

'ఇనాళ్లూ ఆయన ఉండి నీకేం ఒరగపెట్టాడని ఈరోజు లేడని అవన్నీ తీసేస్తున్నావు? ఏరోజన్నా వాటి గురించి అతను పట్టించుకున్నాడా?' అని రంకెలు వేశాడు కుసుమ ఇంక ఊరుకోలేకపోయింది అతన్ని చెయ్యి పట్టుకుని పక్కకి తీసుకొచ్చి,

'మీరేమన్నా ఆలోచించే మాట్లాడుతున్నారా? లోకమంతా ఆవిడకేదో అన్యాయం చేసింది, అని బాధపడే మీరు ఆవిడకంటూ ఒక మనసుందని, దానికి ఒక అభిప్రాయముందని ఆలోచించేరా? ప్రతిసారీ ఆవిడ ఎవరో ఒకరికి భయపడుతూ

తండ్రంటాంటి ఇల్లు, వాకిలి ఆవిడకి లేవు ఇంటికొస్తే కనిపించేవి నిర్జీవమైన గోడలు, దైన్యం నిండిన నా మొహం

ఆ వయసులో శారీరకంగా, మానసికంగా తనని తాను అదుపులో పెట్టుకోడానికి ఎంతటి మానసిక స్థైర్యం కావాలో అన్నీ ఉన్న నీలాంటి వాళ్ల ఊహకి కూడా అందవు కుసుమా ఒక కొడుకుగా తల్లిని గురించి అటువంటి మాటలన కూడదనుకో నా దృష్టిలో ఆవిడ ఒక దేవత అటువంటిది, జీవితమంతా ఒంటరిగా పోరాడి నిలబడిన మనిషి ఈరోజు అప్పరాల్ ఒక మగాడి ముందు, ఒకప్పుడు తన మొగుడు అయినందుకు ఎంతైనా నేను ఆడదాన్ని అని ఓడిపోవడం నేను సహించలేను ఆ మొహంలో ఆ ఓటమిని చూస్తూ నేను భరించలేను అందుకే ఇలా ప్రవర్తిస్తున్నాను కుసుమా నాబాధ ఎవరికీ అర్థంకాదు ' అని నిస్సహాయంగా చేతుల్లో మొగం దాచుకున్నఅతన్ని చూసి, 'ఇటువంటి కొడుకునికన్న ఆతల్లి అదృష్టవంతురాలు' అని

అనుకోకుండా ఉండలేకపోయింది కుసుమ

ఆ తర్వాత భాస్కర్ ఇంక వేరే ఏమీ గొడవ పెట్టలేదు కొలంగాయాల్ని మాన్పించింది 'మళ్ళీ ఈ రోజు మామయ్య వచ్చి ఏదో అని అందర్నీ రెచ్చగొట్టి వెళ్లాడు' అనుకుంటూ చెమ్మగిల్లిన కళ్లను తుడుచుకున్నాడు బాస్కర్

కళ్ళు తెరిచిన విమలమ్మ కొడుకుని చూసి ప్రయత్నం మీద నవ్వింది

'పడుకున్నావేమిటి అమ్మా ఈ వేళప్పుడు' అన్నాడు సాధ్యమైనంత మామూలుగా

'ఊర్కినేరా? కాఫీ తాగావా? ఎంతసేపయింది వచ్చి? అంటూ మాట తప్పించబోయింది

'మామయ్య వచ్చాడా అమ్మా' తల్లి వైపు సూటిగా చూస్తూ అడిగాడు ఆవిడ కళ్ళు దించుకుంది 'నాకు తెలుసమ్మా లేకపోతే నువ్వింతలా కళ్ళూ, మొహం ఏకం అయ్యేట్టు ఏడ్చే అవసరం రాదు ఏమన్నాడో చెప్పు '

విమలమ్మకి ఏం సమాధానం చెప్పాలో తెలియలేదు ఒకసారి అయిన గొడవే మళ్ళీ మొదలవుతుంది

'మామయ్య నిన్ను ఎలాంటి మాటలు అన్నాడో జ్ఞాపకం ఉందామ్మా? ఇల్లు వదిలేసి, వచ్చామని ఉక్రోషంతో ఆరోజు చెల్లెలివని కూడా ఆలోచించకుండా నాదగ్గర ఉంటే నీకు వేషాలెయ్యడానికి ఎలా కుదురుతుంది? ఇక్కడయితే ఎన్ని నాటకాలయినా ఆడచ్చు, అంటూ మాట్లాడాడు ఆదరించకపోతే మానెయ్యి కనీసం మామూలు మనుష్యుల గానయినా చూశాడా? నిత్యం మాటలతో చంపేసేవారు కాస్త ఆదరణ చూపించి ఉంటే మనం అక్కడే ఉండే-వాళ్ళం కదా అలా అయితే నాకింత కసి, ద్వేషం పుట్టేవి కావేమో, మనుష్యుల మధ్య బతికి దిక్కులేని వాళ్ళలా అయిపోయాం ఏమన్నాడో చెప్పమ్మా?'

కొడుకు మాటలకు విమలమ్మ కాదనలేక-పోయింది ఆవిడకేమీ దాచాలని అనిపించలేదు

'ఇంటికో వీరేశలింగం'

'ఏముంది బాబూ క్రొత్తేముంది? అందరూ అనేదే, లోక విరుద్ధంగా ప్రవర్తిస్తే మనం ఇద్దరం వెళ్ళలేదని అరిచాడు వాడయితే చిన్నవాడు నీకేమయింది? తాళికట్టినవాడు కదా ఆ మాత్రం గౌరవం లేదా? మనిషివి కదా అంటూ ఏవేవో అన్నాడు పోనీలే ' అంటుంటే

'నేనొచ్చేదాకా ఆగలేకపోయాడా? నాదగ్గర అనమనాల్సింది మనిషి అన్నవాడు ఎలా ప్రవర్తించాలో వీళ్ళెవరూ మనకి చెప్పక్కరలేదు వీళ్ళందరూ మనుషులేనేమిటి? తాళి కట్టించుకున్నావా? అసలు తాళి అన్నది ఎవరు కర్తారమ్మా? మూడు ముళ్ళు ఎవరు వేస్తారు? తాళి కట్టించుకున్న వాళ్ళకి కాదమ్మా వేసిన వాడికి దాని పట్ల బాద్యత ఉండాలి తను ఎందుకు కట్టాడో వాడికి తెలియాలి అన్నీ వదులుకుని బలి పశువులా తాళి కట్టించుకున్న వాడి వెనకాతల ఇంక అన్నీ నువ్వే నాకు అంటూ వాడేదో ఉద్ధరిస్తాడని వెళుతుంది ఆడది తన బార్యని సదా రక్షించుకుంటూ, కంటతడిపెట్టకుండా జీవితాంతం రక్షించుకుంటానని కడతాడమ్మా తాళి నేను 'మగవాడిని' అని గొప్పగా చెప్పుకుంటాడే? తన భార్యని, పిల్లలని చూసుకోలేని మగవాడు ఏం మగవాడమ్మా ఆమాత్రం చెయ్యలేనివాడు నేను మగవాడినని చెప్పుకోడమెందుకు? మూడుముళ్ళ పట్ల బాధ్యత అంటూ మీ ఆడవాళ్ళెందుకు అలమటించిపోతారు? ఆ మూడుముళ్ల బంధం నిలబడేట్లు చూడాల్సింది మగవాడు ఆడది ఏం చెయ్యగలదు? మెళ్లో వేసుకు తిరుగుతుంది అంతే నీకిపుడు అందరూ పోటీలు పడి గుర్తు చేస్తున్నారే? ఆ రోజుల్లో ఏ ఒక్కడూ కూడా 'ఒరేయ్ నీకు తాళికట్టిన ఒక పెళ్లాముంది దాని పట్ల నీకు ఒక బాధ్యత ఉంది' అంటూ అతనికి ఎందుకు చెప్పలేదు మాట్లాడవేమిటమ్మా అతని ఎవరూ అనరేం ఏం బంధం మిగిల్చాడని అతన్ని చూడ్డానికి నువ్వు వెళ్లాలి? తన బార్యని దిక్కులేనిదాన్ని చేసిన మగవాడు ఏం మగవాడమ్మా?' అంటూ ఆవేశంగా అన్నాడు బాస్కర్

అతని వాక్ప్రవాహాన్ని పరవశంగా వింటున్న విమలమ్మ, 'ఎన్నడో రాజా రామ మోహన్‌రాయ్, వీరేశలింగంగారి నోటమ్మట వింటున్నట్టుగా ఉందిరా నాకు ఎప్పుడో ఒకసారి అలాంటి వాళ్ళు పుట్టి మమ్మల్ని ఉద్ధరిస్తే కొంతలో కొంత మా బతుకులు బాగుపడుతుంటాయి' అంది

'ఎంతమాట అన్నావమ్మా బుర్ర ఉన్న ఏ మగవాడికన్నా చెంపదెబ్బలాంటిమాట ఇది తన తల్లిని, తన భార్యని తన తోబుట్టువుని ఉద్ధరించడానికి తరానికో, శకానికో ఒక వీరేశలింగం, ఒక రాజారామ్ మోహనరాయ్ పుట్టాలా? పరాయి వాడెవరో తన ఆడవాళ్ళని ఉద్ధరించాలా? అంతకన్నా తలవంపు ఇంకేమన్న ఉందా? మొగుడుపోయిన ఆడదాన్ని ఒంటరిగా బతకనివ్వని ఈ కుళ్ళు సమాజం నిప్పుల్లోకి తోస్తుంటే దానికి కూడా నీలాగే బతికే హక్కుంది, అదీ మనిషే, నీ పెళ్లాం చచ్చిపోతే నువ్వు చస్తావా? అని చెప్పడానికి ఒక రాజారామోహన్ రాయ్ కావాలా? పెళ్లాం పోయిన ఎదిరోజులకే పీటలమీద కెక్కే నీలాగే విధవకి కూడా మళ్ళీ పెళ్లి చేసుకునే హక్కుంది అని చెప్పడానికి ఒక వీరేశలింగం రావాలా? ఆపాటి ఇంగితం, ఆలోచనా శక్తిలేని మగవాడు ఆడదానికన్నా శారీరకంగా బలవంతుడు కావచ్చు, మానసికంగా రోగిష్టివాడమ్మా వాడి బుర్రకి పక్షవాతం వచ్చింది బాధ్యత నెత్తిమీదపడి ఇల్లు వదిలి ఉద్యోగంచేసే ఆడపిల్లని దానిమానాన దాన్ని బతక నివ్వాలమ్మా రాబందుల్లా పొడవకూడదు భర్తపోయిన ఆడదాన్ని మళ్ళీ పెళ్లి లేకపోతే పీడాపోయింది తన బతుకు తనని గొడవ చెయ్యకుండా బతకనియ్యాలమ్మా కన్న తల్లిని గౌరవించి, భార్యని ప్రేమించి, తోబుట్టువుని ఆదరించి పరాయి ఆడదానిలో ఒక తల్లిని, తోబుట్టువుని నిలుపుకుని తన ఇంటికి తనే ప్రతి మగవాడు ఒక వీరేశలింగం ఎందుకు కాకూడదమ్మా ఎపుడో ఎవరో వచ్చి ఉద్ధరిస్తారని కన్నీళ్లతో ఆడది ఎదురు చూడటం మగవాడిగా నాకు తలకొట్టేసినట్టుగా ఉంది నా ఇంటికి నేనే వీరేశలింగాన్ని అనుకుంటే ఈ సమాజంలో ఇంతమంది అబలలు, పతితలు ఉండరు, ఆడదాని కళ్లలో ఇంతదైన్యం ఉండదు మామయ్య మాటలకి నువ్వు బాధపడకమ్మా నువ్వు చేసిన దానిలో ఏమి తప్పులేదు ఒక కొడుకుగా, ఒక భర్తగా నా బాధ్యత నేను మీరిద్దరూ గర్వపడేలా తీరుస్తాను ' తల్లి ఒళ్లో తల దాచుకున్నాడు భాస్కర్

తల నిమురుతూ కొడుకు వైపు చూస్తూ ఉండిపోయింది. తన చేత్తో నాటిన విత్తనం మొక్కై, ఆరోగ్యమైన మహావృక్షమైతే దానినీడనే సేద తీర్చుకున్నప్పటి పరవశం ఉందా చూపులో. □